

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 07 జూలై 2024



# వ్యర్థాలను వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలి



*** గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయండి**

*** సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రదర్శనను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: వినియోగించుకోవడంలో శాస్త్రీయ విధానాలను పాటిస్తే వ్యర్థం నుంచి కూడా సరికొత్త సంపద సృష్టి చేయవచ్చనీ, ఘన, ద్రవ వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి దానిని పునర్వినియోగం చేస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమించవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ (ఎస్.ఎల్.ఆర్.ఎం.) ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టూ గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, ఎస్.ఎల్.ఆర్.ఎం. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సి.శ్రీనివాసన్, శాసనమండలి సభ్యులు శ్రీ పి.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాసన్ పర్యావరణహితంగా వ్యర్థాల నిర్వహణకు చేపట్టాల్సిన విధానాలను తెలియచేశారు. చెట్ల నుంచి రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం జరుగుతోందనీ, వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగపడుతుందనీ, ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఇబ్రహీంపట్నం సమీపంలోని జూపూడిలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, అనంతరం అక్కడ చేపట్టిన మొక్కల పెంపకాన్ని వివరించారు. వ్యర్థాల నిర్వహణ ద్వారా వచ్చే వర్మీ కంపోస్ట్ కు మార్కెట్లో డిమాండ్ ఉందని దీనిపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. భూమికి సేంద్రీయ పదార్థాలు, పోషకాలు జోడించడంలో వర్మీ కంపోస్ట్ పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారన్నారు. రీ సైకిల్ కాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.



*** అందరి భాగస్వామ్యంతో వర్క్ షాప్**

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "స్థానిక సంస్థలకు వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఒక సవాల్ గా మారుతోందనీ, శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అనుభవం ఉన్న నిపుణులతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్ ప్రతినిధులతోపాటు, వివిధ వర్గాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. ఈ విధమైన వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరిగి చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలు పెరుగుతాయన్నారు. ఉపాధి అవకాశాలు వస్తాయనీ, పర్యావరణానికీ మేలు కలుగుతుందన్నారు.

## వారం రోజుల్లో రైతులకు న్యాయం - దీక్ష విరమణ



శతఘ్ని న్యూస్: రాజానగరం, కావేరి సీడ్స్ ఆర్గనైజర్ అడపా కనకరాజు కోరుకొండ మండలం, మునగాల గ్రామంలో రబీ సీజన్లో మొక్కజొన్న ఎకరా పంటను 80 వేల రూపాయలకు కొంటామని చెప్పి రైతులకు కావేరి సీడ్స్ ఇవ్వడం జరిగింది. పంట పండించిన అనంతరం దిగుబడి తక్కువ వచ్చిందని ఎకరానికి 55 వేలు రూపాయలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని మొక్కజొన్న రైతులు వాపోయారు. ఆర్గనైజర్ మాట నమ్మి సుమారు 241.32 ఎకరాలలో 52 మంది రైతులు కావేరి సీడ్స్ మొక్కజొన్న విత్తనాలను వేసి నిండా మునిగిపోయామని తమకు న్యాయం జరిగేలా చూడాలని కావేరి సీడ్స్ ఆర్గనైజర్ అడపా కనకరాజు షాప్ ముందు దీక్ష చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి, సంబంధిత అధికారులను పిలిపించి వారితో మాట్లాడి రైతులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కావేరి సీడ్స్ జనరల్ మేనేజర్ హైదరాబాద్ వారితో బత్తుల బలరామకృష్ణ మాట్లాడారు. సానుకూలంగా స్పందించిన యాజమాన్యం వారం రోజుల్లో రైతులకు న్యాయం చేస్తామని తెలియపరిచారు. అనంతరం రైతుల దీక్షను విరమింపచేశారు.



## అధికారులు, నాయకులు, అన్ని పార్టీల కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలి



శతఘ్ని న్యూస్: రాజానగరం, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందించేందుకు అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. శనివారం సీతానగరం మండల పరిషత్ అధికారి అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయా పంచాయతీల సర్పంచులు, ఏడు శాఖల అధికారులతో సమీక్షించారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేద్దామన్నారు. పంచాయతీల్లో సమస్యలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రజలందరికీ పారదర్శకమైన సేవలందించడం ప్రతి ఒక్కరికి బాధ్యత అన్నారు. అభివృద్ధిలో సీతానగరం మండలాన్ని పరుగులు పెట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఎం.ఏ పి.డి.ఏ ముఖలింగం, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, జడ్పిటిసి చలమల వెంకటలక్ష్మి, ఏ.పి.డి బొలిశెట్టి రాంప్రసాద్, ఎంపిడిఓ కె.ఆర్.ఎస్. రాంప్రసాద్, అంబుష్ మెన్ షేక్ ఖాదర్ బాషా, ఎస్.ఆర్.పి తులసి నాయక్ మరియు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 07 జూలై 2024







## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే బొలిశెట్టి





శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని, బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం యాగర్లపల్లి ఫ్లై ఓవర్ దిగువన నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ జగజ్జీవన్ రావ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా పేర్కొన్నారు. జగ్జీవన్‌రామ్ అణగారినవర్గాల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసిన రాజకీయ-సామాజిక యోధుడని కొనియాడారు. దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం పాటుపడ్డారని, నేటి యువత ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా జగ్జీవన్‌రామ్ దేశానికి, కార్మికలోకానికి చేసిన సేవలు చిరస్మరణీయమని శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, జనసేన సీనియర్ నాయకులు పైబోయిన వెంకట్రామయ్య, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త ఈటకొట తాతాజీ, బిజెపి రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు, జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి గుండుమోగుల సురేష్, జనసేన నాయకులు చిన్న వెంకట్రామయ్య, దళిత నాయకులు చాపల రమేష్, ఆడబాల మురళి, మలపాక చిట్టి, ఆడగర్ల సూరి, దాగరపు నాగు, 24 వ వార్డు ఇంచార్జ్ రావడ దుర్గారావు, ప్రెసిడెంట్ పొలిశెట్టి సుబ్బారావు, ప్రెసిడెంట్ నాయుడు పండు, సందీప్, యజ్జల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగంపల్లి స్వాతి, మొండెం లీలా, 25 వ వార్డు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పూడి బాలాజీ, పూడి సురేంద్ర, వ్రి విజయ్, జనసేన ఇంచార్జ్ వల్లి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలు సందర్శించిన బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఆలయాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆయన తనయులు బొలిశెట్టి రాజేష్ దంపతులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న సన్నిధిలో బొలిశెట్టి శ్రీనివాస్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉండే పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతిష్టాత్మకమైన ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామిని, మద్ది ఆంజనేయ స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## బల్లె రామకృష్ణకు మనోధైర్యాన్నిచ్చిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం, ములగలంపల్లి గ్రామానికి చెందిన బల్లె రామకృష్ణ, కొన్ని నెలల క్రితం బైకు ప్రమాదంలో కాలు అంతా నుజ్జు నుజ్జు అయ్యింది. బల్లె రామకృష్ణ అర్థికంగాను, ఆరోగ్యపరంగాను చాలా రకాలుగా నష్టపోయాడని తెలుసుకొని వెంటనే రూపాయలు 10,000/- అర్థిక సహాయం అందజేయడంతో పాటు మెరుగైన వైద్యంకు ఏర్పాట్లు జరిగేలా చూడాలని స్థానిక ఎన్.డిఏ కూటమి నాయకులకు చెప్పడం జరిగింది. గ్రామ పెద్దలు, పలువురు పెద్ద నాయకులు ఎమ్మెల్యే వయసులో చిన్నవాడైనా బాలరాజు కాదు పెద్ద మనసున్న మారాజు అని కొనియాడారు.

## జనసేన రాజాం రూరల్ మండల కమిటీ సమావేశం

శతఘ్ని న్యూస్: రాజాం రూరల్ మండల అధ్యక్షులు గార శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి & రాజాం నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి సైడాల జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో జన సైనికులు చేసిన కృషిని కొనియాడుతూ మున్ముందు కూడా ఇదేవిధంగా జనసేనను గ్రామస్థాయిలో బలోపేతం చెసే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. మండల అధ్యక్షులు శివరాం మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్నా పార్టీ దృష్టికి తీసుకురావాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు స్వాగతం



శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం-ములగలంపల్లి పంచాయతీలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వస్తున్న సందర్భంగా గౌరవ సభను సర్పంచ్ సరియం రాజు, ఎండీఏ నాయకులు కలిసి ఈ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకి స్వాగత సత్కారాలు చేసి హారతులు పడుతూ ఆహ్వానం పలికారు. జనసేన పార్టీ తరుపున నా మెదటి గెలుపు ఈ పంచాయతీ నుండే మొదలైంది, ముఖ్యంగా ఇక్కడి ప్రజలకూ నా హృదయపూరక కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామం, పంచాయతీ ఉత్తమంగా తీర్చిదిద్దేలా నేను మరియు అధికారులు పనిచేస్తాం. ఎండీఏ నాయకులు అందరూ కలిసిగట్టుగా తారతమ్యం లేకుండా పనిచెయ్యాలి - పనిచేద్దాం అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవలి సాయి, జనసేన జీలుగుమిల్లి మండల ఉప అధ్యక్షులు శ్రీకాంత్, గ్రామ పెద్దలు, ఎండీఏ కూటమి నాయకులు, పంచాయతీ సంబంధిత అందరరూ అధికారులు, సిబ్బంది, ఎండీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, విలేకరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రిని కలిసిన రైల్వే కోడూరు జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని శనివారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి అనంతరము కోడూరు నియోజకవర్గ అభివృద్ధి మరియు ఉమ్మడి కడపజిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధి గురించి సుదీర్ఘమైన చర్చించడం జరిగింది. కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి, జిల్లా పార్టీ అభివృద్ధికి త్వరలో ఒక ప్రణాళిక రచించి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్, వరికూటి నాగరాజ తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికకు మోక్షం



శతఘ్ని న్యూస్: అమలాపురం నల్ల వంతెన 29 వ వారులో గల స్మశానవాటికలో విశ్రాంతి భవనాలను అప్పటి ఎంపీ పండుల రవీంద్ర బాబు సమాకూర్చిన 20 లక్షలు ఎంపీ లాడ్స్ తో అప్పటి చైర్మన్ చిక్కాల గణేష్ 2018 ఆగస్టులో నిర్మించారు. కోవిడ్ తరువాత వైసీపీ ప్రభుత్వం విశ్రాంతి భవనానికి తాళం వేయడంతో ప్రజా అవసరాలకు దూరమై మొక్కలు బాగా పెరిగాయి. ఈ సమస్య ను తెలుగుదేశం, జనసేన పార్టీల కౌన్సిలర్ లు అబ్బిరెడ్డి చంటి, ఏడిద శ్రీను, బొర్రా వెంకటేశ్వరరావు, ఆశెట్టి ఆదిబాబు, పడాల నానాజీ మున్సిపల్ కమిషనర్ దృష్టి కి తీసుకువెళ్లారు. వెంటనే కమీషనర్ మనోహర్, డిఈ ఆ ప్రాంతాన్ని సందర్శించి తక్షణమే సమస్య పరిష్కారస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దంగెటి శ్రీనివాసరావు, పలివెల శ్రీను, బోనం శ్రీనివాస్, పసుపులేటి శ్రీనివాసరావు, ఆర్ ఎస్ పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధి మరియు నిధుల వినియోగం సమాచారం కోరుతూ పౌర సమాచార అధికారికి అర్జీ

శతఘ్ని న్యూస్:ఆత్మకూరు, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు, ఆత్మకూరు నియోజవర్గ జనసేన పార్టీ ఐటీ కో-ఆర్డినేటర్ పులిపాటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల పరిధిలోని 21 పంచాయితీల సంబంధించిన అభివృద్ధి పనులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధుల వివరాలు మరియు ఖర్చులు, అదేవిధముగా గ్రామాల్లో జరిగిన అవకతవకల సంబంధించిన వివరాలు కోరుతూ మండల పౌర సమాచార అధికారికి, సమాచార హక్కు చట్టం-2005 కింద అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దాడి బానుకిరణ్, జనసేన సీనియర్ నాయకులు జె. ప్రసాద్, మాధవ్ మరియు పవన్ పాల్గొన్నారు.



## మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసిన జనసేన ఇంఛార్జి దాసరి రాజు



శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ పీఏసీ చైర్మన్ మరియు తెనాలి నుండి శాసనసభకు ఎన్నికైన శాసనసభ్యులు, పౌర సరఫరాల వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాదెండ్ల మనోహర్ ని ఇచ్చాపురం జనసేన ఇన్చార్జి దాసరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అలాగే స్థానిక సమస్యలను గురించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనికి బదులుగా ఇచ్చాపురంపై అధినాయకుడికి ప్రత్యేక ప్రేమ ఉందని తప్పకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మనోహర్ సానుకూలంగా స్పందించారని దాసరి రాజు తెలిపారు.

## డంపింగ్ యార్డు వినియోగంలోకి తేవాలని వినతి



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, పాపానాయుడు పేట, మర్రిమంద గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక సమస్య ను గుర్తించడం జరిగింది, సరియైన డంపింగ్ యార్డ్ సౌకర్యాలు లేకపోవడంతో ఆయా పంచాయతీ వారు సేకరించిన వ్యర్థాలను పాపానాయుడు పేట – పెనుమల్లం రోడ్డుకు ఆనుకొని పక్కనే ఉన్న స్వర్ణముఖి నదిలో చెత్తను వేయడం వల్ల ఆ వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన వలన ప్రజల అనారోగ్యం సమస్యలకు కారణమయ్యే పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వెంటనే స్పందించి అక్కడ చెత్త వేయడం ఆపాలని అది సరియైన స్థలం కాదని చెప్పడం జరిగింది. ఆయా పంచాయతీలకు కేటాయించిన ఉన్న డంపింగ్ యార్డ్ కు మరమ్మతులు చేసుకోవాలని, వాటిని వినియోగంలోకి తేవాలని, గాలి కాలుష్యానికి తెరలేపే దగ్గర-అక్కడ చెత్త వేయడం వెంటనే ఆపాలని పాపానాయుడు పేట, మర్రిమంద పంచాయతీలకు మనవి చేయడం జరిగింది.

## వాటర్ ట్యాంక్ దగ్గర శుభ్రం చేయించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, పి.దొంతమూరు గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర నీళ్ళు పట్టకొవడానికి తుప్పలు, నాచుతో ఉండి పాములు వస్తున్నాయని, వాటర్ పట్టుకోవడానికి వెళ్ళడానికి ఇబ్బందిగా ఉందని జనసేన నాయకులు కర్రి హరిబాబుతో గ్రామస్తులు చెప్పడంతో ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్ళి ప్రజలకు ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంక్ దగ్గర శుభ్రం చేయించడం జరిగింది.

## వాడపల్లి పాదయాత్రగా గంటి పెదపూడి జనసైనికులు


శతఘ్ని న్యూస్: పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గెలుపొందిన సందర్భంగా గంటి పెదపూడి గ్రామ జనసైనికులు కొనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి శుక్రవారం పాదయాత్రగా బయలుదేరి వెళ్ళడం జరింది. ఈ కార్యక్రమంలో గంటి పెదపూడి జనసేన ప్రధాన కార్యదర్శి అడ్డగళ్ళ సురేష్, బొరుసు అయ్యప్ప, బొరుసు సత్య దుర్గారావు, బొరుసు కన్నా, బొరుసు మహేష్, మామిడిపల్లి సిద్ధు, పిండి అజయ్, సాయి, ఈరి మహాలక్ష్మి గంటి పెదపూడి గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 07 జూలై 2024




# ఫలించిన బొర్రా నిర్వహించిన రాజ్యశ్యామల యాగం



**★ ప్రతిగా నిర్వహించిన శ్రీ కపోతేశ్వర స్వామి, రాజశ్యామలాదేవి, వారాహి మాతలకు శాస్త్రోక్తంగా వేద పండితుల మధ్య నిర్వహించిన అభిషేకాలు**



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం కోసం అత్యంత ప్రాచీనమైన దక్షిణ కాశీగా పిలవబడే చేజర్ల శ్రీ కపోతేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో రాజశ్యామలాదేవి అమ్మవారి యాగం నిర్వహించిన సంగతి అందరికీ తెలిసినదే. ఆ యాగ ఫలితంగా జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహ ముఖ్య మంత్రివర్యులుగా కావడం, అలాగే జనసేన తరపున పోటీ చేసిన ఎంఎల్ఏ అభ్యర్థులందరూ భారీ మెజారిటీతో విజయం సాధించడం జరిగినది. కాబట్టి శుక్రవారం రాత్రి నిద్ర చేసి శనివారం తెల్లవారుజామున వారాహి అమ్మవారి నవరాత్రుల సందర్భంగా మొదటిరోజున శ్రీ కపోతేశ్వర ఆలయము నందు శ్రీ కపోతేశ్వర స్వామి వారికి అభిషేకము మరియు శ్రీ రాజశ్యామల అమ్మవారు మరియు వారాహి అమ్మవారి పంచలోహ విగ్రహములకు సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు అభిషేకములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## వారాహి మాత, రాజశ్యామల అమ్మవారి పంచలోహ విగ్రహాలను అందించిన బొర్రా

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ నుండి శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పిడుగు హరి ప్రసాద్ ని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు శనివారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం శనివారం చేజర్ల గ్రామంలోని శ్రీ కపోతేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన వారాహి మాత, రాజశ్యామల అమ్మవారి విగ్రహాలకు అభిషేకాలు జరిపించిన విగ్రహాలను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్ ని ద్వారా విగ్రహాలను జనసేన అధినేత ఆంధ్రరాష్ట్ర సహ ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి అందించమని కోరడం జరిగినది.



## డా.చదలవాడను కలసి అభినందనలు తెలిపిన బొర్రా

శతఘ్ని న్యూస్: నరసరావుపేట కూటమి ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద్ బాబుని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు వారి పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగిశెట్టి సుమన్, నాదెండ్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 07 జూలై 2024


## శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం



శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, నాటి జిల్లా జనసేన అధ్యక్షులు & నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి మరియు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు ఏర్పాటు చేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. 64వ వారం కూడా శనివారం నాడు రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 850 మందికి అన్నపానీయం సదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లంకిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల గోపి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను తదితరులు ఆహారపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డోక్కాసీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు భోజన వసతి కల్పించడంలో 101వ వారం కూడా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న వారిని సాయిప్రియసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణిలో అభినందించారు.

## కెవిఆర్ స్కూలు సందర్శించిన గునుకుల కిషోర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్, బివి నగర్ కెవిఆర్ స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులు జనసేన పార్టీని ఆశ్రయించినందున వారి అభ్యర్థన మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ స్కూల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సార్లు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి పాతిక సంవత్సరాలు నడుపుతున్న ఈ హై స్కూల్ నందు ఆరుబయట బోధనలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. వైయస్సార్సీపి ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ వస్తున్నందున ఉచితంగా విద్య బోధించే మరే ఇతర సంస్థలు దగ్గరలో అందుబాటులో లేనందున ఒత్తిడితో ఇక్కడ అడ్మిషన్లు పెరిగాయి. దాదాపుగా 2000 మంది ఉచితంగా విద్యాబోధన సాగిస్తున్న ఈ స్కూల్లో 6 నుంచి 10వ తరగతి వరకు 32 సెక్షన్లు ఉంటే దాదాపుగా 11 సెక్షన్లకు టీచర్లు కరువు. కేవలం 22 రూములను కలిగి ఉంది ఒక్కొక్క రూమ్ లో 90 నుంచి 100 మంది కిక్కిరిసి చాలా కష్టంగా విద్యను అభ్యసించడం జరుగుతుంది. 2000మంది విద్యార్థులు ఉన్న స్కూలుకి అసిస్టెంట్ కూడా లేరు. హాస్టల్ వసతి చూసినట్లయితే 130 మంది పిల్లలకు మూడే రూములే ఉండి చాలా ఇబ్బందికరమైన జీవనం సాగిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన టాయిలెట్లు మరియు మంచి నీటివసతులు సరిగా లేవు. కొన్ని సెక్షన్లో స్కూల్ బెంచిలు లేక కొంతమంది నేలపైన మరి కొంతమంది ఆరుబయట చెట్టు కింద చదువుకుంటున్నారు. ఒకటి నుంచి ఐదు తరగతులు చదివే బడికి కూడా అదే పరిస్థితి 500 విద్యార్థులు ఉన్న ఈ స్కూల్లో కేవలం రెండు సబ్జెక్టులకు మాత్రమే టీచర్లు వస్తూ మిగిలిన వాటికి లేకపోవడం దయనీయమైన పరిస్థితి. ఫస్ట్ ఫ్లోర్లో దాదాపుగా 80% పూర్తయిన ఒక భవనానికి పూత పని చేయిస్తే కొంతవరకు క్లాసు రూములకు ఉపశమనం లభిస్తుంది. మరో పక్క ప్రారంభించిన రూములకు స్లాబులు వేయకపోవడం వల్ల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయినాయి. వైసిపి ప్రభుత్వం నాడు నేడు పనులను హడావిడి చేసింది తప్ప ఉచిత విద్యను ప్రోత్సహించే విధానాన్ని అవలంబించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఉచితంగా విద్యను అందించే విద్యాసంస్థలు లేకపోవడం వల్ల తల్లిదండ్రులు ఒత్తిడి తో ఇక్కడ అడ్మిషన్లు పెరిగి దిక్కుతోచని పరిస్థితుల్లో యజమాన్యం ఉంది. గడిచిన ఐదు సంవత్సరాలలో కాలయాపన చేసిన వైసిపి ప్రభుత్వం పేదలకు విద్యను అందించడంలో విఫలమైంది. జనసేన ఆశయాల్లో ముఖ్యమైనది నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు జనసేన పార్టీ ఎప్పుడు తోడుంటుంది. ఈ విషయాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి అలానే... ప్రభుత్వం ఏర్పడి 15 రోజులే గడిచినందున ఇక్కడ ఈ దుస్థితిని మున్సిపల్ శాఖ మంత్రులు మంత్రి పొంగూరు నారాయణకి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వీరి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే వరకు జనసేన పార్టీ తరపున తోడుగా ఉంటామని తెలియజేశారు. దాదాపుగా 2500 మంది పేద విద్యార్థులను నిర్వహిస్తున్న యాజమాన్యంకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నుంచి స్కూలుకి అన్ని విధాల సహాయ సహకారాలు అందే విధంగా జనసేన పార్టీ తరపున కృషి చేస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, మౌనిష్, ఇషాక్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని వారాహి దీక్ష

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం దాసుళ్ళపాలెం గ్రామానికి చెందిన నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు రామెళ్ల శివాజీ ప్రతి సంవత్సరంలాగే శ్రీ వారహి గుప్త నవరాత్రులు దీక్షలో కూర్చోవటం జరిగింది. ఈ సందర్భంగా శివాజీ మాటడుతూ పవన్ కళ్యాణ్ ని సి.ఎంగా చూసే రోజువరకు నేను ప్రతీ సంవత్సరం దీక్ష చేస్తుంటా అని చెప్పా క్రిందటి సంవత్సరం వేసిన దీక్ష ఫలితంగా మా అధినేతని డిప్యూటీ సి.ఎంగా చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, 2029లో అధినేత తప్పక సిఎంగా చూస్తామన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ కి ఘన స్వాగతం




శతఘ్ని న్యూస్: తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని తిరుపతి రైల్వే స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.

## బోయలపల్లె పోలిరెడ్డికి అభినందనలు తెలిపిన ఇమ్మడి కాశీనాథ్



శతఘ్ని న్యూస్: మార్కాపురం, ఎన్డీఏ కూటమి మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులుగా కందుల నారాయణరెడ్డి గెలుపొందిన సందర్భంగా బోయలపల్లి పోలిరెడ్డి తమ స్వగ్రామం అయిన కొలభిమునిపాడు గ్రామం నుండి తిరుపతి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న మార్గంలో వారి ఆహ్వానం మేరకు కలిసి అభినందనలు తెలియజేసిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, హుస్సేన్ ఖాన్, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, ఇ.శ్రీనివాసులు, శివకృష్ణ, పిచ్చయ్య, ఫణి, వెంకటేశ్వర్లు, జనసేన మరియు తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 07 జూలై 2024







## నన్నయ అక్రమాలపై సీబీసీఐడీతో విచారణ చేయాలి: ఎమ్మెల్యే బత్తుల




శతఘ్ని న్యూస్: రాజానగరం, ఆదికవి నన్నయ యూనివర్సిటీలో అక్రమాలపై సిబిసిఐడి విచారణ చేయాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ డిమాండ్ చేశారు. ఉభయగోదావరి జిల్లాలోనూ ప్రతిష్టాత్మకమైన ఆదికవి నన్నయ యూనివర్సిటీలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఆయన ఉద్ఘాటించారు. శనివారం నన్నయ యూనివర్సిటీకి వెళ్ళిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ యూనివర్సిటీలో 2019 నుంచి 2024 మధ్యకాలంలో జరిగిన ఆర్థిక అక్రమాలు అవకతవకలపై యూనివర్సిటీ అధికారులను ప్రశ్నించారు. పలు కీలక అంశాలకు సంబంధించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ సురేష్ వర్మను పలు అంశాలపై నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ఇన్చార్జి రిజిస్ట్రార్ సురేష్ వర్మ నీళ్లు నమిలారు. ఒకానొక సందర్భంలో కొంత అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పక్కా సమాచారంతో యూనివర్సిటీలో అక్రమాలపై ప్రశ్నల వర్షం కురిపించడంతో సురేష్ వర్మ సమాధానాలు చెప్పడానికి ఇబ్బందులు పడ్డారు. అనంతరం యూనివర్సిటీ ఆవరణలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సిన నన్నయ యూనివర్సిటీ కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 432 అనుబంధ కళాశాలలు కలిగిన నన్నయ యూనివర్సిటీ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం కన్నా అవినీతి అక్రమాలలో ప్రఖ్యాతిగాంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 –24 మధ్యకాలంలో నన్నయలో జరిగిన దోపిడీ మరెక్కడ జరగలేదన్నారు. యూనివర్సిటీలో పలు పనులకు సంబంధించి టెండర్లను తమ అనుచరులకు, బినామీలకు కట్టబెట్టుకున్నారని ఆరోపించారు. టెండర్లను తమకు అనుకూలంగా తయారు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయినా యూనివర్సిటీ నిధులను దారి మళ్లించి చెల్లింపులు జరిపారని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా యూనివర్సిటీలో ఆరోజు అధికారంలో ఉన్న నాయకుల బంధువులకు, అనుచరులకు, కావలసిన వారికి 40 మందికి ఉద్యోగాలు వేయించుకున్నారన్నారు. గత ఎమ్మెల్యే సొంత మామగారిని కీలకమైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో మెంబర్గా నియమించుకున్నారని, అడ్డగోలుగా దోపిడీకి మార్గాన్ని ఏర్పాటుచేసుకున్నారని ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైనాన్స్ కమిటీలను గత ఎమ్మెల్యే బంధువులే రాజ్యమేలారని, దోపిడీకి గేట్లు ఎత్తేసారని బలరామకృష్ణ మండిపడ్డారు. యూనివర్సిటీలో విద్యార్థులు కట్టిన ఫీజులను హాస్టల్ విద్యార్థులకు చెల్లించాల్సిన కాషన్ డిపాజిట్ లను దోచుకున్న నీచ సంస్కృతి నన్నయ యూనివర్సిటీలో ఉందన్నారు. మాజీ వైస్ ఛాన్సలర్ రాజీనామా చేసాక కూడా సంతకాలు పెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది అన్నారు. ప్రతీ ఆఫీసర్ దోచుకోవడం ఎలా అని ఆలోచించారే తప్ప విద్యార్థులకు మేలు చేయడం గురించి ఆలోచించలేదన్నారు. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. నన్నయ యూనివర్శిటీ అక్రమాలపై సిబి సిఐడి విచారణ కోరతామని తెలిపారు.

## నంది సత్యనారాయణను అభినందించిన ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ అధ్యక్షులు పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో మొక్కు తీర్చుకునేందుకు విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధానం నుండి శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ మూర్తి స్వామి వార్ల దేవస్థానం వరకు సైకిల్ యాత్ర చేపట్టిన అభిమాని నంది సత్యనారాయణ శనివారం రాజానగరం మీదుగా వెళ్తున్న సమయంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అతని వద్దకు వెళ్లి అంతులేని అతని అభిమానాన్ని అభినందించారు.

## విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేసిన బత్తుల & బొడ్డు

శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్దినీ విద్యార్థులకు రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, సీతానగరం మండలం ఎంఇవో, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు స్టూడెంట్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖకు సంబందించిన అధికారులు, స్కూల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల



శతఘ్ని న్యూస్: రాజానగరం, నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నదాతల కళ్ళల్లో ఆనందం కోసం పరితపిస్తున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, నిర్వహణ, మరమ్మతులు, అవసరమైన నిధులు, పెండింగ్ బిల్లులు ఇలా అనేక అంశాలపై సమగ్రంగా ఒక ఫైలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ , ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం పురుషోత్తపట్నంలోని తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం ద్వారా ఆయికట్టుకు సాగునీటిని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరిల చేతులమీదుగా విడుదల చేశారు. రైతులు సక్రమంగా సాగునీరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపికు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 07 జూలై 2024







## స్థానిక ప్రజలకు, తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతి, శనివారం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటం ఒకటే ఉండడం గమనించి, వెంటనే దాని పక్కన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోను కూడా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి తిరుపతి మరియు తిరుమలలో పారిశుధ్యం గురించి, పార్కుల అభివృద్ధి గురించి చర్చించి తక్షణమే మరమ్మత్తుల పనులు చేపట్టాలని, స్థానిక ప్రజలకు, తిరుమలకు విచ్చేసే శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నగరంలో ఎక్కడ త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులతో పాటు, జనసేన, టిడిపి నేతలు రాజారెడ్డి, ఆర్ సి మునికృష్ణ, బాబ్జి, మహేష్ యాదవ్, సుమన్ బాబు, మునస్వామి, సుమంత్, ఆది, పురుషోత్తం, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

శతఘ్ని న్యూస్: తిరుపతి, తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆసుపత్రులు అందుతున్న సేవలు గురించి రోగుల సహాయకులను అడిగి తెలుసుకున్నారు. అందుతున్న వైద్యం గురించి సంతృప్తియుక్తపరిచిన రోగులు, ఎమర్జెన్సీ వార్డ్ నందు బెడ్లు శాతం పెంచినట్లయితే రోగులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం అందుతుందని రోగి సహాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ లోటుపాట్లన్నీ కూడా త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి మెరుగైన వైద్య సదుపాయాలను అందిస్తామన్నారు. తదుపరి తిరుపతి ఎస్ వి ఆర్ ఆర్ జి జి హాస్పిటల్ సూపరింటెంట్ ఆఫీసులో అధికారులతో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ... సిబ్బంది కొరత లేకుండా చూసుకోండి, నేను సీఎం దృష్టికి తీసుకెళ్తాను, ఓల్డ్ బిల్డింగును రెన్యువల్ చేయాలి, ఎమర్జెన్సీ నందు బెడ్స్ పెంచండి, ట్రైఏజ్ లో శుభ్రంగా ఉంచండని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపి నేతలు రాజారెడ్డి, మహేష్ యాదవ్, బాబ్జి మరియు శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎ.చంద్రశేఖరన్, ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ యు.శ్రీహరి, డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, ఏఆర్ఎంఓ డాక్టర్ హరికృష్ణ, ఏపీ ఎన్జీవోస్ పట్టణ అధ్యక్షులు సురేష్ బాబు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఏటుకూరి గిరిబాబు, కేసీ సుబ్రహ్మణ్యం, ఏపీ హంస అధ్యక్షులు రాజా, ఏడి రమేష్ బాబు, ఆఫీస్ సూపరింటెంట్ గిరి కుమార్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ కందుల



శతఘ్ని న్యూస్: విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చిని సోమవారం సాయంత్రం విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ కందులు నాగరాజు మాట్లాడుతూ విశాఖ నగరానికి పోలీస్ కమిషనరుగా డైనమిక్ ఆఫీసర్ వచ్చారని కొనియాడారు. ఈయన ఆధ్వర్యంలో విశాఖ మరింత ప్రశాంతంగా ఫపరిడవిల్లాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకి ఎంతో మార్పు తీసుకువచ్చిన సిపి భవిష్యత్తులో కూడా విశాఖలో అసాంఘిక శక్తులను ముందు ఉంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నర్సాపురం, ప్రభుత్వ అధికారులు వారి పనిపట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం నర్సాపురం నియోజవర్గం కేపీ పాలెం నార్త్, గ్రామపంచాయితీకి సంబంధించి, వివిధ శాఖల అధికారులతో, ఎమ్మెల్యే కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో త్రాగునీరు, రెవెన్యూ, విద్యుత్, సానిటేషన్ మొదలగు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, పంచాయతీలలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, దానిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు విషయంలో జాగ్రత్త వహించాలని, పైపులైన్ లికేజిలను అరికట్టాలని, మంచినీటి చెరువులో ఎప్పటికప్పుడు నీటి మట్టాన్ని సరిచూసుకుని, పూర్తి శుద్ధి జలాలను ప్రజలకు అందించాలని ఆర్.డబ్ల్యు అధికారులకు సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా విద్యుత్ అధికారులు ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, వేలాడే విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా, రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడాలని, డయేరియా, కలరా, అతిసారం వంటి సీజనల్ అంటువ్యాధులు ప్రబలకుండా సానిటేషన్ నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ శాఖాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అధికారులు పనిలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.










## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కి రాయల్ క్లబ్ సన్మానం

శతఘ్ని న్యూస్: నరసాపురం బొమ్మిడి నాయకర్ అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించి నర్సాపురం శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా నర్సాపురంలోని గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగా కళ్యాణ మండపంలో రాయల్ క్లబ్ నరసాపురం శాఖ వారి ఆద్వర్యంలో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ నర్సాపురం శాఖ అధ్యక్షులు మరియు వై.యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు, క్లబ్ సెక్రటరీ యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, క్లబ్ కోశాధికారి కోటిపల్లి వీర వెంకటేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, మరియ క్లబ్ మెంబర్స్ పాల్గొని ఎం.ఎల్.ఎ. బొమ్మిడి నాయకర్ ని ఘనంగా సత్కరించారు. డా.చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ, నాయకర్ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగారని, రాజకీయాలపట్ల తను కనపరిచిన నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, నాయకత్వ లక్షణాలు, సేవాభావం వలన జనసేన పార్టీ పేరు ప్రఖ్యాతులను పెంపొందించారని అన్నారు. అనంతరం బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ.. తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ముఖ్యంగా తన గెలుపునకు డా.చినమిల్లి సత్యనారాయణరావు చేసిన సహకారాన్ని మరవలేనని అన్నారు. పొత్తూరు రామరాజు, జి.వి.కే. రామారావు, కలిగినీడి చిదంబరం, కోటిపల్లి సురేష్, జక్కంశెట్టి బాబ్జీ, అందే రంగారావు, మేకా సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ మెంబర్స్, నరసాపురం డాక్టర్లు, న్యాయవాదులు, వై.యస్.కళాశాల అధ్యాపకులు, నరసాపురం పట్టణ పురప్రముఖులు పాల్గొని బొమ్మిడి నాయకర్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన-బిజెపి-టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.











